## <u>గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.ప్రవీణ్ కుమార్</u>

## <u>క్రిమినల్ రివిజన్ కేసు సంఖ్య 1974/2016</u>

**<u>ఉత్తర్వు:</u>**

అడిషనల్ జ్యుడీషియల్ 1 క్లాస్ మేజిస్ట్రేట్ ఆర్మూర్ వారు క్రిమినల్ ఎం.పి.నెంబరు.707/2016లో తేది .22-07-2016 నాడు, సి.ఆర్.పి.సి.లోని విభాగము 200 ప్రకారము ఐ .పి.సి.లోని సెక్షన్లు 120(బి)423,424 క్రింద శిక్షార్హమైన నేరముల గూర్చి , ఫిర్యాది దాఖలు చేసిన కేసును , అట్టిది సివిల్ అంశముకు సంబంధించినదని కేసు కొట్టవేయుట వలన ప్రస్తుత రివిజన్ క్రిమినల్ ప్రొసీజరులోని సెక్షన్లు 397 మరియు 408 క్రింద దాఖలు చేసిరి .అట్టి ఫిర్యాదులో సి.ఆర్.పి.సి.లోని సెక్షను 156 (3) క్రింద తన కేసును పోలీసు వారికి పంపించవల్సినదని సమాచారకుడు కోరెను.ఆ దశలో ట్రయల్ కోర్టు ఈ క్రింది ఉత్తర్వును జారీ చేసెను.

"రికార్డును పరిశీలించితిమి పిటిషనులోని అంశములు పరిశీలించిన తరువాత ఇది సివిల్ అంశముగా కన్పించుచున్నది.ఫిర్యాది తనే స్వంతదారు అనునది తెలియజేసే ఎటువంటి డాక్యుమెంట్ ను దాఖలు చేయలేదు.కాబట్టి, త్రిప్పు వేయడమైనది. "

2. పిటిషనర్ తరపు న్యాయవాది తన వాదనలో మేజిస్ట్రేట్ ఫిర్యాదును త్రిప్పి పంపుటకు ఎలాంటి కారణము చూపలేదని మరియు ఫిర్యాదుతో పాటు వేసిన డాక్యుమెంట్లలో తేది .09-03-2016 నాటి అమ్మకపు దస్తావేజును పరిగణించ లేదనియు పేర్కొనెను . అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అట్టి

వాదనకు వ్యతిరేకిస్తూ సవాల్ చేయబడిన ఉత్తర్వుల గూర్చి ఎటువంటి జోక్యము చేసుకోరాదని తెలిపెను.

3. అడ్మిషన్ దశలోనే , ముద్దాయికి నోటీసు కూడా ఇవ్వకుండ రివిజన్ ను పరిష్కరించినందుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యంతరము తెలిపెను . "మన్ హరి భాయి ముల్జీ భాయి కాకడియా మరియు వేరొకరు వర్సెస్ శైలేష్ భాయి మోహన్ భాయి పటేల్ 1 మరియు కొందరు " కేసులో,అపెక్స్ కోర్టు, వారిచ్చిన తీర్పును ఉటకించెను .ప్రస్తుత కేసుకు పైన పేర్కొన్న కేసు వర్తించదు . ఎందుకంటే ఆ కేసులో సి.ఆర్.పి.సి. సెక్షన్ 203 క్రింద ఆ దశలోనే కొట్టివేయబడెను. [1]

4. ఉత్తర్వులోని సంబంధిత పేరాను ఇక్కడ, ఈ దిగువ చూపించుట అవసరము:–

"53 పి .సుందర్ రాజన్ 1 రఘు రాజ్ సింగ్ రౌష 2మరియు ఏ .ఎన్.సంతానం3. కేసులో ఈ కోర్టు యొక్క అభిప్రాయంతో మేము పూర్తిగా అంగీకరించుచున్నాము. హైకోర్టులో గాని , సెషన్స్ జడ్జి కోర్టులో గాని , మేజిస్ట్రేట్ కోర్టువారు సి .ఆర్.పి.సి కోడ్ లోని 203 క్రింద ఫిర్యాదును , సెక్షను 200 ప్రకారము, ఆ తరువాత కోడ్ లోని సెక్షన్ 202 ప్రకారము అనుసరించిన విధానము గూర్చియు నిందితుడు గాని,నేరము చేస్తాడని అనుమానించబడిన వ్యక్తి గాని ,రివిజనల్ కోర్టుకు వెళ్ళుటకు హక్కు కలిగియున్నదనిమేము తీర్మానించుచున్నాము . మరో విధంగా చెప్పాలంటే కోడ్ లోని విభాగము 203 క్రింద ఫిర్యాదును మేజిస్ట్రేట్ రద్దు పరచినపుడు , అట్టి ఉత్తర్వు చట్టరీత్యా ఇచ్చినదేనా అనిసవాల్ చేస్తూ, హైకోర్టులో గాని, సెషన్స్ జడ్జి కోర్టులో గాని, ఫిర్యాది మరియు ఫిర్యాదులో ముద్దాయిలుగా చూపబడిన వ్యక్తులకు రివిజన్ పిటిషన్ విచారించబడుటకు హక్కు కలిగియున్నారు . కోడ్ లోని విభాగము 401(2)క్రింద ఇది సామాన్యముగా అవసరమైనది .మేజిస్ట్రేట్ ఫిర్యాదును

[1] (2012)10 Supreme Court Cases 517

కొట్టివేస్తూ జారీ చేసిన ఉత్తర్వును రివిజనల్ కోర్టు త్రిప్పివేసి మేజిస్ట్రేట్ కోర్టుకు తిరిగి పంపించి ,వారి

ఉత్తర్వును తాజాగా పరిశీలన చేయాలని కోరినప్పుడు, ఫిర్యాదులో నేరము చేసినరని ఆరోపించబడిన వ్యక్తులకు కోర్టు విచారణలో పాల్గొనుటకు గాని, మేజిస్ట్రేట్ గారు తిరిగి ఆ విషయమును విచారణలో పరిశీలించి , వారి విధానము గూర్చి తెలియజేయు పర్యంతము వారికి ఎటువంటి కేసు వేయుటకు గాని , అధికారము లేదు .ఈ విధముగా ఈ ప్రశ్నకు సమాధానము ఇచ్చితిమి. ఉన్నత న్యాయస్థానము వారి తీర్పులు రద్దు చేయబడినవి. "

5. ప్రస్తుత కేసులో ఫిర్యాది తన కేసును సి .ఆర్.పి.సి.లోని విభాగము 156(3) ప్రకారము పోలీసు వారికి పంపవలసినదిగా కోరెను . కానీ, ఫిర్యాదియే స్వంతదారుడు అనిచూపే ఎలాంటి డాక్యుమెంట్స్ లేవని చెప్పి నిరాకరించిరి . పిటిషనర్ దాఖలు చేసిన ఫిర్యాదును పరిశీలించగా , ఎ–1 యొక్క తండ్రి భూమిని దేశ్ పాండే దత్తరావు నుండి కొనినట్లును , మరియు నాన్ లే –అవుట్ ఫ్లాట్స్ అట్టి భూమిలో వేసేననియు , తెలియుచున్నది.ఎ1–యొక్క తండ్రి అట్టి నాన్ –లే అవుట్ ప్లాట్ సర్వే నెంబరు.380 మరియు 381లో గల ఫ్లాట్స్ నెంబరు .3ను అమ్మకానికి పెట్టగా , సమాచారకుడు ఎల్.డబ్ల్యు–1తో వచ్చి నిందితుడు యొక్క తండ్రితో అట్టి ఫ్లాట్స్ ను కోనెదనని తన ఉద్దేశము తెలిపెను.ఆ ప్రకారముగా అట్టి ఫ్లాట్ ను సమాచారకునికి అమ్మగా , అతడు రూ .33,00/- ఎ–1 తండ్రికి చెల్లించగా , ఎ–1 తండ్రి అతనికి రశీదు నిచ్చి , దానిని పూర్తి విక్రయధరగా ఒప్పుకొనెను.ఎల్.డబ్ల్యు–1 అట్టి విక్రయమునకు సాక్షి మరియు ఎల్ .డబ్ల్యు–2 రశీదును వ్రాసిన వ్యక్తి, తదుపరి సమాచారకుడు, అట్టి ఫ్లాట్స్ ను స్వాధీన పర్చుకొనెను .ఫిర్యాదులోని అంశములు కూడా, ఎ–1 యొక్క తండ్రి ,ఆ తర్వాత సాక్ష్యుల సమక్షములో సామాన్య అమ్మకపు దస్తావేజును (బైనామా)

సమాచారకుని పేరిట వ్రాయించి ఇచ్చెనని తెలుపుచున్నవి .2000 సంవత్సరములో ఏ -1 తండ్రి చనిపోయిన తర్వాత ఎ -2 మిగిలిన వారితో కుట్ర చేసి సమాచారకుని ఫ్లాట్స్ రహస్యముగా ఎ -2 పేరున మార్చుటకు రహస్యముగా ప్రయత్నించుచున్నాడని తెలిపిరి ముద్దాయిలు , అట్టి ఫ్లాట్స్ కు సమాచారకుడే స్వంతదారుడని తెలిసి కూడా అట్టి ఫ్లాట్స్ ను ఎ -2కు అమ్మివేసేనని అట్టి డాక్యుమెంట్ నెంబరు.831/16 అని రిపోర్టులో పేర్కొనిరి .ఆ విషయము తెలిసిన సమాచారకుడు ఎ -1ను ప్రశ్నించగా, ఎ-1 అట్టి డాక్యుమెంట్ నెంబరు .831/16 ను రద్దు చేస్తానని , ఈ విషయములో ఎలాంటి చర్య తీసుకోవద్దని కోరెను .అందువలన ముందుగా ఎలాంటి చర్య తీసుకోలేదని , తరువాత ముద్దాయి యొక్క వైఖరిలో మార్పు వచ్చినందున , సమాచారకుడు పోలీసు వారికి రిపోర్టు చేసెను.పోలీసు వారు ముద్దాయికి వ్యతిరేకముగా ఎలాంటి చర్యను కూడా తీసుకోవడములో విఫలమైనందున, సమాచారకుడు ట్రయల్ కోర్టులో ప్రస్తుత ఫిర్యాదును దాఖలు చేసి , సి.ఆర్.పి.సి. విభాగము 156(3) క్రింద అట్టి ఫిర్యాదును పోలీసు వారికి పంపించవల్సినదిగా మనవి చేసెను.

6. పిటిషనర్ తరపు న్యాయవాది , పిటిషనర్ కేసుకు సహాయపడే డాక్యుమెంట్స్ , మరి ముఖ్యముగా గ్యామ సాయిలు వ్రాయించి ఇచ్చిన క్రయ దస్తావేజు తేది .30-06-1987 నాటి రశీదు, మరియు తేది.12-12-1997 నాటి బైనామాను కోర్టు వారికి చూపించెను .పైన తెలిపిన విషయాల దృష్ట్యా, ముద్దాయికి వ్యతిరేకముగా, ప్రత్యక్షముగా ఎటువంటి కేసు కనపడలేదని చెప్పుటకు వీలులేదు.

7. ఆ ప్రకారముగా క్రిమినల్ కేసు ఆమోదించబడినది మరియు సవాలు చేయబడిన ఉత్తర్వు కొట్టి వేయబడినది. ఈ కేసును చట్టరీత్యా కొనసాగించవలసినదిగా మేజిస్ట్రేట్ గారికి సూచన ఇవ్వబడెను.పర్యవసానంగా, ఈ పునర్విమర్శలో పెండింగ్ లో ఉన్న ఏ ఇతర పిటిషన్లు మూసివేయబడతాయి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**సి. ప్రవీణ్ కుమార్ న్యాయమూర్తి**

తేదీ: 08.09.2016